క్లుప్తంగా

ఎన్నికల్లో సత్తాచాటాలి



మంగపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి యూత్‌కాంగ్రెస్ సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో యూత్‌కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సాగిస్తున్న ప్రజాపాలన, అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ నాయకులు భానుచందర్, మణివర్మ, కుర్సం రమేష్, ముకుందం, ఆదినారాయణ, చంటి, కిరణ్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాజేడు: దళితబంధు ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని దళిత బంధు రాష్ట్ర నాయకుడు దర్శనాల సంజీవ లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఈనెల 6న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దళిత బంధు ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్లను మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్స్‌లో రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఆత్మ గౌరవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ లబ్ధిదారుడు ఈ సభకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోగిల మహేష్, లేగల రవి, బగుతు మల్లయ్య, చెన్నూరి వినోద్, కీసరి రాజు, చిట్యాల రాకెష్, జనగం లక్ష్మణ రావు, సోమిడి రవి, ఓంకార్, గుగ్గిళ్ల భూషణం తదితరులు ఉన్నారు.

ఎంఈఓకు సన్మానం



మంగపేట: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ టీఎస్ ఆధ్వర్యంలో ఎంఈఓ పాదెం మేనకను శనివారం ఘనంగా సన్మానించారు. ఎస్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం కృష్ణయ్య మండల శాఖ బాధ్యులతో ఎంఈఓను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీయు టీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ పాదెం మేనక చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎస్టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షుడు తేజావత్ నూక్య, తాడ్వాయి మండల శాఖ అధ్యక్షుడు కందిక రాజు, ఏటూరునాగారం మండల శాఖ అధ్యక్షుడు మంచర్ల టవివీరబద్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థం భక్తులు కూర్చోవడానికి 10 సిమెంట్ బెంచీలు ట్రస్టు నిర్వాహకులు, రిటైర్డు గంగిశెట్టి జగదీశ్వర్ శనివారం ఏర్పాటు చేశారు. రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ డి సురేష్ బాబు పాల్గొన్నారు.

పల్లెల్లో పచ్చదనమే లక్ష్యం

వన మహోత్సవానికి సిద్ధమవుతున్న గ్రామ పచాయతీలు
- నర్సరీల్లో బెడ్లు సిద్ధం
- విత్తనాలను విత్తిన సిబ్బంది

వాజేడు: గ్రామాల్లో పచ్చదనమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ పథకానికి గ్రామ పంచాయతీలు సిద్ధమవుతున్నాయి. వర్షాకాలం వచ్చే లోగా మొక్కలను సిద్ధం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగానే మండల వ్యాప్తంగా ఉన్న 17 గ్రామ పంచాయతీల్లో కవర్ బ్యాగులను తయారు చేసి అందులో మట్టిని నింపి బెడ్లుగా పేర్చి విత్తనాలను నాటారు. పళ్ల, పూల రకాలతో పాటు బహువీనియా, మందార, మునగ, ఉసిరి, తంగేడు, ఈత, మోదుగ, కరివేప, చింత, ఇప్ప, పూసుగ, సీతాఫలం, జామతో పాటు పలు రకాల మొక్కల విత్తనాలను నాటారు.

లక్ష్యం 1.02 లక్షల మొక్కలు

వనమహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం మండలంలో 1.02 లక్షల మొక్కలను నాటాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. 17 గ్రామల్లో ఒక్కో గ్రామ పంచాయతీ ఆరు వేల మొక్కలను పెంచడమే లక్ష్యంగా నిర్ధారించుకున్నారు. అందుకు అనుగుణంగా బెడ్లను తయారు చేసి మొక్కలను పెంచే కార్యక్రమాన్ని చేపట్టారు.



పూసూరులో ఉన్న నర్సరీలో ఏర్పాటు చేసిన బెడ్లు

ప్రతీ మొక్కను కాపాడుతాం



మండలంలని 17 గ్రామ పంచాయతీల్లో 1.02 లక్షల విత్తనాలు నాటి మొక్కలను పెంచుతున్నాం. ప్రతీ మొక్కను కాపాడుకునేలా చర్యలను తీసుకుంటున్నాం. వన మహోత్సవం నాటికి నర్సరీల్లోని అన్ని మొక్కలను అందుబాటులో ఉంచుతాం.

\- ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు



ఎరూరులో మొక్కలు నాటుతున్న సిబ్బంది



గుమ్మడిదొడ్డిలో విత్తన బెడ్లను తడుపుతున్న సిబ్బంది

‘ఆదివాసీ చట్టాలకు తూట్లు’

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్

వెంకటాపురం(కె): నూతన రెవెన్యూ చట్టాలతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు. మండల పరిధిలోని ఆలుబాకలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఆదివాసీల స్థితిగతులు ఇబ్బందికరంగా మారాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల చట్టాలను హరించడం కోసమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీలో నూతన రెవెన్యూ చట్టాలను అమలు చేయవద్దన్నారు. ఆదివాసీల సాగులో ఉన్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీడియం అర్జున్, కన్నయ్య, మడకం ప్రసాద్, సమ్మయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

‘వార్డెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి’

ములుగు: ములుగులోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ వార్డెన్ పోస్టుకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సీహెచ్.రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన డిగ్రీ, బీఈడీ అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఈ నెల 10లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం అందజేయాలని సూచించారు. బయోడేటాతో పాటు విద్యార్హత కలిగిన పత్రాలతో సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు అందజేయాలని తెలిపారు. . ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలంలోని రూం నంబర్ 6నందు నేరుగా గాని, ఫోన్ నంబర్ 9989331146లో సంప్రదించాలని కోరారు.

విద్యాహక్కు చట్టాలపై అవగాహన

ములుగు రూరల్: విద్యాహక్కు చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. మండల పరిధిలోని రంగరావుపల్లి గురుకుల పాఠశాల కోచింగ్ సెంటర్‌లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టాలు, బాల కార్మిక చట్టాలను వివరించారు. విద్యార్థులు పొందే ఉచిత న్యాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, రాచర్ల రాజ్‌కుమార్, శోభన్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యాహక్కు చట్టాలను వివరిస్తున్న మహేందర్

ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

వాజేడు: ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రాజ్‌కుమార్‌ను బీఆర్ఎస్ మండల నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. మండల అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి, నర్సింహరావు, జానకి రమణ, నిజాముద్దీన్, తిరుపతి, రవి, బుల్లేశ్వరావు, ఆదినారాయణ, సాంబశివరావు, సత్యనారాయణ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. నాలుగు రోజులు మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ జీసీసీ గోదాం వద్ద హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మెకు వారు హాజరై మద్దతు పలికి మాట్లాడారు. హమాలీ ధరలను పెంచుతామని, జీఓ విడుదల చేస్తామని ప్రభుత్వం మాయమాటలు చెప్పిందన్నారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకొని వారికి రావాల్సిన ఫలాలు ఇవ్వడం లేదన్నారు. వెల్దండి కొమురయ్య, ధానం భిక్షపతి, కుమార్ ,గాడిచర్ల బాబు, అక్కినపెల్లి రవి, పావుశెట్టి శ్రీధర్, బొద్దుల రాజు, సురేష్, శ్రీనివాస్, వెల్దండి రమేష్ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న ఎంఈఓ, రవీంద్ర

మంగపేట: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ జవంగుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం అతడి కుమారుడు జవంగుల రవీంద్ర ఎంఈఓ పాదెం మేనక చేతుల మీదుగా పరీక్ష ఫ్యాడ్‌లు, పెన్నులు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

8న ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సదస్సు

ములుగు: ఈ నెల 8న మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ సదస్సును విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్ట రవి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన తుడుం దెబ్బ జిల్లాస్థాయి సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు సానుకూల ప్రకటన చేసినప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. హక్కుల సాధనకు చేపడుతున్న సదస్సుకు ఆదివాసీ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు వేలాదిగా తరలిరావాలని కోరారు. సదస్సుకు మందకృష్ణ మాదిగ మద్దతు తెలిపారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఆదివాసీ నాయకపోడ్ జిల్లా ఇన్‌చార్జ్ గుర్రం రామన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, దళిత రత్న నెమలి నర్సయ్య, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్, సమ్మయ్యనాయక్, ధనుంజయ, వజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న తుడుందెబ్బ, ఎమ్మార్పీఎస్ నాయకులు

సీఎం ఇచ్చిన హామీ ఎక్స్‌లో పోస్టు

ములుగు: అసెంబ్లీ ఎన్నికల ముందు హన్మకొండలోని ఏకశిలాపార్కు ఎదుట సమ్మె చేస్తున్న క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో మద్దతు తెలపడానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగులు శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలోని నలుగురి ఉద్యోగాలు తీసేస్తే మీ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీ గురించి పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో చేపట్టిన సమ్మె శనివారానికి 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు ఎమ్మార్పీఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్‌పాడ్య, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షుడు ఫిరోజ్, చిరంజీవి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, సుజాత, సమన్వయకర్తలు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



చేసిన ట్విట్‌ను చూపిస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



భోజన ప్లేట్లు అందచేస్తున్న సునీల్‌కుమార్

మంగపేట: మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జనగామ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బెజ్జం సునీల్‌కుమార్ భోజన ప్లేట్లను శనివారం అందజేశారు. రాజుపేట పాఠశాల ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ అతని మిత్ర బృదం ప్రోత్సాహంతో సునీల్‌కుమార్ 240 మంది విద్యార్థులకు రూ.25 వేల విలువైన భోజన ప్లేట్లను అతడి తల్లిదండ్రులు బెజ్జం రాజమౌళి, వేదమణి జ్ఞాపకార్థంగా హెచ్ఎం బానోతు బాలాజి చేతుల మీదుగా పంపిణీ చేశారు. భోజన ప్లేట్లు అందించిన దాత సునీల్‌కుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ ఎర్రం సుమతి, ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, మదెద్ల నాగమణి, శినాగేంద్రప్రసాద్, శనిగరపు జమున, అనుమ పావని, భూక్యమహాదేవి, దాట్ల పద్మ, వజ్జ సుజాత, ప్రవీణ్‌కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, పోషన్న, బరిగెల రాజన్న, చీపురు రామారావు, కారం గణేశ్, రసమల సురేందర్, ప్రమీల విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలు, హక్కులపై అవగాహన అవసరం

వెంకటాపురం(కె): ఆదివాసీ చట్టాలు, హక్కులపై యువతకు అవగాహన అవసరమని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామచందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహం సెంటర్ నుంచి తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆదివాసీ చైతన్య యాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఆదివాసీల్లో ఆదివాసీ హక్కులు, చట్టాలపై చైతన్యం తీసుకురావటం కోసమే చైతన్య యాత్రను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం మునేశ్వరావు, తాటి లక్ష్మణ్, పోడెం రాజేష్, పూనెం నాగరాజు, కోరం దిలీప్, పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.



జాతరను ప్రారంభిస్తున్న రామచందర్

మాధవరావు మృతి ఉద్యమాలకు తీరనిలోటు

భూపాలపల్లి రూరల్: మానవ హక్కుల కోసం నిరంతరం తపించిన మాధవరావు మృతి ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరనిలోటని, మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ అన్నారు. శనివారం పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మానవ హక్కుల వేదిక నేత గొర్రెపాటి మాధవ రావు సంస్మరణ సభను కర్ణాటక సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ హాజరై మాట్లాడారు. హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయడమే మాధవరావుకు ఘన నివాళులర్పించడం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, ప్రజా సంఘాల నాయకులు గట్ల రాజయ్య, మండల యుగేందర్, చల్లగురుగుల సంజీవ్, పీక కిరణ్, జనార్దన్ పాల్గొన్నారు.



సంస్మరణ సభలో నాయకులు

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

కాటారం: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి, ఆర్టీఓ సంధాని అన్నారు. కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. డీఎస్పీ, ఆర్టీఓ క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా జెండాను ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్మా ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు. అంతకముందు సబ్ డివిజన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు క్రీడాజ్యోతితో మండల కేంద్రంలోని వీధుల గుండా ర్యాలీ చేపట్టి ఆదర్శ పాఠశాలకు చేరుకున్నారు. ఎస్సై అభినవ్, ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మానేశ్వర్‌రావు



వెంకటాపురం(కె): క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

- పాయం మానేశ్వర్‌రావు

ఎస్ఎస్‌తాడ్వాయి: విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని పీఆర్‌టీయూ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం మానేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని కాటాపూర్‌లో జెడ్పీ పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు చేయవలసిన విధానాలను ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాణాల సుధాకర్, ఉపాధ్యాయులు సక్రు నాయక్, సమ్మయ్య, సామ్సన్, అక్బర్, జీవన్ లాల్, వెంకటేష్, పాపారావు, రాజేష్, విజయ పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ రాజు చేతుల మీదుగా 2025 క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బండి సురేష్, మండలాధ్యక్షుడు రాజయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కమలాకర్, నాయకులు పెండ్యాల సలేంద్రం, శ్రీనివాస్, కిశోర్ బాబు, రవి పాల్గొన్నారు.

వాజేడు: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఆదివాసీ టీచర్ల అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఎంఈఓ మల్లయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సాంబశివరావు, మండల అధ్యక్షుడు లైయీమ్, రంజిత్, ధర్మయ్య, వెంకట్, సత్యం, ధర్మారావు, అక్బర్‌పాషా, రవి, శేఖర్, వెంకటేశ్వర్లు, సాంబయ్య పాల్గొన్నారు.



వెంకటాపురం(ఎం)లో..

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్..

వెంకటాపురం(కె): ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ జివి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఏటీఏ ఆర్గనైజింగ్ కార్యదర్శి పసుల సూర్యనారాయణ, నాయకులు పరమేశ్వరావు, తోలెం చిరంజీవి, కృష్ణారావు, భుజంగరావు, సురేష్, కామేశ్వరావు, ఎర్రలక్ష్మయ్య, రమాదేవి, పుష్పవతి, కవిత, వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

రామకృష్ణకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

భూపాలపల్లి రూరల్: నామామాత్రం ఫీజులతో నిరుపేదలకు హనుమకొండలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తూ పేదల డాక్టర్‌గా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ఎస్సీసెల్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ స్థానాల్లో అవకాశం కల్పించాలని కాకతీయ మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ సొసైటీ (కేమ్యాక్స్) వైస్ చైర్మన్, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ కోరారు. మండలంలోని నాగారం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కే మాక్స్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కే మ్యాక్స్ సభ్యులు మాదాసి శ్రీనివాస్, గిన్నారపు మైబు, సుదర్శన్, కాడపాక రాజు, భాస్కర్, ఉపేందర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.